


VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

నిజమైన వార్తలు • నిష్పక్షపాత విశ్లేషణ • ప్రజల పక్షాన అక్షరం

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 03 మంగళవారం 9 జూన్, 2026 పేజీలు : 8 వెల : 2/-




## ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే

# ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యవుల కేశవ్
- ప్రతి శాఖ పనితీరులో క్రమంగా మెరుగుదల కనిపించాలి
- ప్రభుత్వ కృషికి అనుగుణంగా అధికారులు ఫలితాలు చూపాలి
- ప్రజాసేవలో జవాబుదారీతనం, పనితీరులో పురోగతి తప్పనిసరి
- రాష్ట్రంలోనే జిల్లాను నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు సమష్టి కృషి అవసరం
- సంక్షేమ పథకాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలి
- క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అసలైన విజయ ప్రమాణం

నంద్యాల, జూన్ 8 వార్త సాక్ష్యం :

ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడం ప్రతి అధికారి బాధ్యత అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన వ్యవసాయం, ఉద్యానవనం, తాగునీరు, జలవనరులు, పబ్లిక్ హెల్త్, అటవీ శాఖ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) -మిగతా5లో









## అబద్ధాలు ప్రచారం చేసే హరీశ్ రావుకు

# గరుడ పురాణంలో శిక్ష తప్పదు



- మీడియా హెడ్‌లైన్స్ కోసమే కేటీఆర్, హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారన్న యెన్నం
- తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదని విమర్శ
- భూబకాసురుల విషయంలో హైడ్రా హిట్లర్‌లా పనిచేస్తుందని వ్యాఖ్య

వార్త సాక్ష్యం : ఆర్ఎస్ అగ్రనేతల వైఖరిపై తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... - మిగతా2లో

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..




హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం

2

# 2027 నాటికి భూ రికార్డులు క్లీన్

## సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు



2

పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో 'మీ భూమి - మీ హక్కు' సభ

- సీఎం చంద్రబాబు కీలక ప్రకటనలు
- 2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన
- కరెన్సీ నోట్ల తరహా భద్రతా ప్రమాణాలతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల జారీ
- గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టే రైతుల కష్టాలు తెలియవంటూ తీవ్ర విమర్శలు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని సమంగా అందిస్తున్నామని వెల్లడి



## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం

# పూర్తి అప్రమత్తం

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిఘా కట్టుదిట్టం!

- ఎబోలాపై దామోదర్ రాజనర్సింహ సమీక్ష
- విమానాశ్రయంలో స్క్రీనింగ్, సర్విలెన్స్‌ను కట్టుదిట్టం చేసినట్టు వెల్లడి
- ఇద్దరు ప్రయాణికులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందన్న మంత్రి

వార్త సాక్ష్యం : ప్రపంచాన్ని టెన్షన్ పెడుతున్న ఎబోలా వైరస్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్విలెన్స్‌ను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై విమానాశ్రయం నుంచే 21 రోజుల పాటు కఠిన పర్యవేక్షణ - మిగతా2లో




2

## హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్ నాథ్ ఎన్నిక

# చెల్లదన్న హైకోర్టు

- జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయిన అమర్‌నాథ్
- జగన్ మోహన్ రావు నకిలీ పత్రాలు చెల్లించారంటూ బీసీసీఐకి ఫిర్యాదు
- రన్నరప్ అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా ప్రకటించిన జస్టిస్ కైత్
- అమర్‌నాథ్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధమన్న హైకోర్టు

# సీఎం రేవంత్ హిట్లర్ కన్నా ఎక్కువ



ఆడపిల్లలు, పేదలకు చదువులు దూరం చేసేందుకే ప్రభుత్వ స్కూళ్లు మూసేస్తామంటున్నడు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

వార్త సాక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి హిట్లర్ మాత్రమే కాదు అంతకన్నా ఎక్కువని.. ఆడ పిల్లలు, పేదలకు చదువును దూరం చేస్తున్న ఆయన తాలిబాన్ అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రంలోని 2లో

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి
- రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య





# మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'

- 10-12 మధ్య రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశం
- 4న ఆలస్యంగా కేరళను తాకిన రుతుపవనాలు
- ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం?

వార్త సాక్ష్యం : తీవ్రమైన ఎండలు, పొడి వాతావరణంతో అల్లాడు తున్న తెలంగాణ ప్రజలకు, రైతులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. మరికొన్ని రోజుల్లోనే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ 2లో

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
మంగళవారం 9 జూన్, 2026

# 2027 నాటికి భూ రికార్డులు క్లీన్

**-మొదటిపేజీ తరువాయి :** పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటనలు చేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేసి, ప్రతి రైతు చేతిలో తప్పులు లేని పట్టాదారు పాస్‌బుక్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, పచ్చని గోదావరి జిల్లాల్లో సైతం భూవివాదాలకు ఆజ్యం పోశారని ఆయన ఆరోపించారు. రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**2027 నాటికి భూ రికార్డుల ప్రక్షాళన**

గత ప్రభుత్వ నిర్వాకాల వల్ల భూ రికార్డులు పూర్తిగా తారుమారయ్యాయని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన కీలక సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్‌లకు కరెన్సీ నోట్ల తరహాలో క్యూఆర్ కోడ్‌తో పాటు అత్యంత పటిష్ఠమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని వివరించారు. రికార్డుల ప్రక్షాళన ఒక సంక్లిష్టమైన ప్రక్రియ అని, గత పాలకులు సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దడానికి సుమారు మూడేళ్ల సమయం పడుతుందని అంచనా వేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని ప్రతి రైతుకు కచ్చితమైన, వివాదరహితమైన పాస్‌బుక్ అందించి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

**రెవెన్యూ శాఖలో సమూల మార్పులు**

భూ రికార్డుల వ్యవస్థలో పారదర్శకత, భద్రతకు పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా బ్లాక్‌చెయిన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని, దీని ద్వారా ప్రతి భూమి యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చెయిన్ ఐడీ కేటాయిస్తామని వెల్లడించారు. ఈ విధానంతో రికార్డులను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 'రీ-సర్వే 2.0' కింద 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) పూర్తి చేశామని, విక్రయం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటోమేటిక్ మ్యుటేషన్ ప్రక్రియను అమలు చేస్తున్నామని తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు చేసుకునే, దాని స్థితిని తెలుసుకునే సౌకర్యం కల్పించామన్నారు. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేశామని, రూ.10 లక్షల లోపు విలువైన ఆస్తులకు కేవలం రూ.100 నామమాత్రపు రుసుముతో బదిలీ చేస్తున్నామని వివరించారు. తిరుపతి జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న శెట్టిపల్లి గ్రామ భూముల వివాదాన్ని పరిష్కరించామని, 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీసు ఇనామ్ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని గుర్తుచేశారు.

**గొడ్డలి పార్టీకి రాజకీయ అర్హత లేదు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతిపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పట్టే చేతులకు నాగలి పట్టే రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి? కోడికత్తి డ్రామాలు ఆడేవారికి వరికోతల గురించి ఏం తెలుస్తుంది?" అంటూ ఎద్దేవా చేశారు. గంజాయి బ్యాచ్‌లను ఓదార్చే వారికి పంటల సాగు విలువ తెలియదని విమర్శించారు. తాము రాజముద్రతో ప్రజలకు హక్కు పత్రాలు ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు దొంగ పట్టాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలను ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల విలువైన భూములను కొట్టేసిన వారి పార్టీ నేతను ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. నేరాలు చేసి ఎదుటివారిపై బురద చల్లడం గొడ్డలి పార్టీకి అలవాటని, రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే వరకు వారికి రాజకీయాలు చేసే అర్హత లేదని తేల్చిచెప్పారు.

**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, ఈ కాలంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమపాళ్లలో అందించామని చంద్రబాబు అన్నారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తిరుపతి, అమరావతి, విశాఖపట్నంలో మూడు భారీ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, చెప్పినవాటి కంటే అదనంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని, దీన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షం అనవసర ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు.

**ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్‌కు పెద్దపీట**

గోదావరి జిల్లాల అభివృద్ధిలో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆక్వా జోన్ పరిధిలోని చెరువులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించి, ఫీడ్ ధరలను నియంత్రించాలని కేంద్రాన్ని కోరామన్నారు. ఆక్వా వ్యర్థాలనుంచి న్యూట్రా స్యూటికల్ ఔషధాలు తయారు చేయడం ద్వారా కాలుష్య సమస్యను అధిగమించడంతో పాటు, అదనపు ఆదాయం కూడా సృష్టించవచ్చని సూచిం చారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు.

**యోగాంధ్రతో ఆరోగ్యవంతమైన రాష్ట్రం**

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డ్' కార్యక్రమాన్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న కోటి మందితో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నమైన, ఆనందకరమైన, ఆరోగ్యకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. అనంతరం, సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్థానిక ఉత్పత్తుల స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

**-హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం**
**-స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన**
**-పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**
**-మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన**

**-మొదటిపేజీ తరువాయి :** విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2 విభాగంలో ఈ విషాదం ఘటన చోటుచేసుకుంది. స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో కన్వేయర్ ద్వారా హాట్ మెటల్ (మరుగుతున్న ఉక్కు ద్రవం) ఉన్న ల్యాడిల్స్‌ను తరలిస్తుండగా అవి ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో అత్యధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఉక్కు ద్రవం... కింద పనిచేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, సమీపంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్ నాథ్ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు

**-మొదటిపేజీ తరువాయి :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాజకీయాల్లో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్‌నాథ్ ఎన్నిక చెల్లదని స్పష్టం చేస్తూ, అతడిని వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆదేశించింది. స్పెషల్ ఏజీఎం నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. 2023 అక్టోబర్ ఎన్నికల్లో అమర్‌నాథ్ కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో నాటి అధ్యక్షుడు జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అయితే, జగన్ మోహన్ రావు సమర్పించిన 'శ్రీ చక్ర క్లబ్' పత్రాలు నకిలీవని, ఆ క్లబ్ ఉనికిలోనే లేదని అమర్‌నాథ్ బీసీసీఐ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో 2018లోనే జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి ఈ క్లబ్ మార్పు చట్టవిరుద్ధమని తీర్పునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా, హెచ్‌సీఏ కార్యకలాపాలు ఆగకూడదనే ఉద్దేశంతో రన్నరప్‌గా నిలిచిన అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా జస్టిస్ కైత్ ప్రకటించారు. అయితే, రన్నరప్‌గా ఉన్న వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. అమర్‌నాథ్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధమని తేల్చింది. ఈ తీర్పుతో హెచ్‌సీఏలో మళ్లీ ఎన్నికల వేడి మొదలైంది.

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

**-మొదటిపేజీ తరువాయి :** నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

## అబద్ధాలు ప్రచారం చేసే హరీశ్ రావుకు గరుడ పురాణంలో శిక్ష తప్పదు

**-మొదటిపేజీ తరువాయి :** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనడం, మూసీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. కేవలం మీడియా హెడ్‌లైన్స్ కోసమే కేటీఆర్, హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారవుతుందని... హరీశ్ రావు ఆ శిక్ష అనుభవించక తప్పదని వ్యాఖ్యానించారు. 150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా నాటి కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు తెలంగాణ నేత విద్యాసాగర్ రావు అక్కడ గవర్నర్‌గా ఉన్నా ఉపయోగించుకోలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్‌కు ఒక్క ఎంజీడీ అదనపు నీటిని కూడా తీసుకురాలేదని, పాలమూరు-రంగారెడ్డి కెనాల్ పనులపై 90 శాతం పూర్తయ్యాయంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్ బడ్జెట్‌లో సగం కూడా ఖర్చు చేయకుండా 90 శాతం పనులు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. భూబకాసురుల విషయంలో హైడ్రా ఒక హిట్లర్‌లా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గతంలో తాము హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని కేసీఆర్ అన్నప్పుడు స్పందించని కేటీఆర్... ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అదే మాట అంటే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని యెన్నం చురకలంటించారు.

## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం

**-మొదటిపేజీ తరువాయి :** విదేశీ ప్రయాణికులతో కమ్యూనికేషన్ సులువుగా ఉండేందుకు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషలు తెలిసిన సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం హెల్త్, పోలీస్, ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం లేదా తప్పుడు అడ్రస్‌లు ఇచ్చే ప్రయాణికులపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నమోదైన ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందని, అయితే నిర్ధారణ కోసం మరోసారి నమూనాలను పరీక్షకు పంపామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేశామన్నారు. సీసీఎంబీకి టెస్టింగ్ కిట్లు అందాయని, పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని... కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## సీఎం రేవంత్ హిట్లర్ కన్నా ఎక్కువ..

**-మొదటిపేజీ తరువాయి :** రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె ఫైర్ అయ్యారు. తాలిబాన్ లు ఆడబిడ్డలకు చదువు దూరం చేశారని.. అదే తరహాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను మూసేసి ఆడపిల్లలు, పేదలకు చదువులు అందకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. 27 వేల స్కూళ్లలో పని చేస్తున్న 3 లక్షలకు పైగా ప్రభుత్వ టీచర్లను ఏం చేస్తారో చెప్పాలని నిలదీశారు. క్రమేణ విద్యను పేదలకు దూరం చేసి ప్రైవేటీకరించడానికి సీఎం తెరతీస్తున్నారని అన్నారు. విద్యాశాఖపై రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి మొదలు కొని హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు అన్నింటా వైఫల్యాలేనని ఎద్దేవా చేశారు. విద్యాశాఖను రేవంత్ రెడ్డి సర్కస్ లెక్క మార్చేసిండని అన్నారు. ఈ ఏడాది నుంచే ఇంటర్మీడియట్ ఉండదు.. ప్లస్ 2 విధానం తెస్తానని సీఎం ప్రకటించిన మరుసటి రోజే ఇంటర్ బోర్డు అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. జూనియర్ కాలేజీలు ప్రారంభం అయి వారం రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రవేట్ జూనియర్ కాలేజీలకు అఫిలియేషన్ లు ఇవ్వలేదన్నారు. డిగ్రీ అడ్మిషన్లను గందరగోళంగా మార్చేశారని అన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కొన్ని కోర్సులను సిఫార్సు చేస్తే.. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ మరికొన్ని కోర్సులు రిఫర్ చేసిందని, వాటిలో ఏ ఒక్క కోర్సుకు కూడా యూనివర్సిటీలు అప్రూవల్ ఇవ్వలేదని తెలిపారు. అయినా దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ పై సస్పెన్షన్ వేటు

**జూన్ 8 వార్తా సాక్ష్యం:** :తెలంగాణ రెవెన్యూ శాఖలో భారీ భూ దందాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 2013-18 మధ్య హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన సమయంలో రాము నాయక్ పలు అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలన చేస్తుండగా ఈ లీలలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్లో గజం రూ.2 లక్షలకు పైగా పలికే హైకోర్టు సమీపంలోని హౌసింగ్ బోర్డు స్థలాన్ని, గతంలో తొలగించబడిన వర్క్ ఇన్‌స్పెక్టర్ భార్య పేరిట 2018లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. దీనికి సహకరించిన నాటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్‌పైనా విచారణకు ఆదేశించారు. విజయ్‌నగర్ కాలనీ, లక్ష్మిగూడ సహా పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలను అక్రమంగా బదిలీ చేసినట్లు రాము నాయక్‌పై 2017 నుంచి కేసులు ఉన్నాయి. ఈ దందాకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్‌ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించగా, మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌ను సస్పెండ్ చేశారు. ప్రభుత్వ భూములనుఌకబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని మంత్రి హెచ్చరించారు.

## మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'

**-మొదటిపేజీ తరువాయి :** తీవ్రమైన ఎండలు, పొడి వాతావరణంతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు, రైతులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. మరికొన్ని రోజుల్లోనే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు తాజాగా అంచనా వేశారు. ఈ నెల 10 నుంచి 12 మధ్య ఇవి తెలంగాణను తాకే అవకాశం ఉంది. ఈశాన్య అరేబియా సముద్రం, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన రెండు తుపాను ఆవర్తనాలు ఈ రుతుపవనాల కదలికకు సానుకూలంగా మారాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికే రావాల్సిన రుతుపవనాలు ఈసారి మూడు రోజులు ఆలస్యంగా ప్రవేశించాయి. ప్రస్తుతం ఇవి తీరప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా వేగంగా ముందుకు సాగుతున్నాయి. దక్కన్ పీఠభూమిలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం ఈ రుతుపవనాల రాక కోసం సిద్ధంగా ఉంది.

**వాతావరణ మార్పులు.. వర్ష సూచన**

రుతుపవనాల ద్రోణి వెంబడి ఏర్పడిన ఈ రెండు తుపాను ఆవర్తనాల వల్ల అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు ఈశాన్య దిశగా కదులుతున్నాయి. అదే సమయంలో బంగాళాఖాతంలో ఉన్న ఆవర్తనం చుట్టుపక్కల గాలిని తన వైపునకు లాక్కుంటోంది.

## రైతులకు యాప్ ద్వారా యూరియా, డిఏపి, ఎరువుల పంపిణీ

**-జిఎమ్ఆర్ ఫర్టిలైజర్ ఏజెన్సీ షాపులో రైతులకు ఎరువులు అందజేత**

**- మండల వ్యవసాయ శాఖ అధికారి కె. హేమలత**




ఆత్మకూరు జూన్ 8 వార్తా సాక్ష్యం

సోమవారం మండల వ్యవసాయ అధికారి హేమలత ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లికార్జున ఫర్టిలైజర్ ఏజెన్సీ షాపు ముందు రైతులకు సమృద్ధిగా ఏపీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా యూరియా, డిఏపి,ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ముందుగా రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద భూమి మరియు పంట వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవా చూసుకుని ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారు సిబ్బందికి ముందుగానే తెలియజేయాలని అన్నారు రైతు వివరాలు ధ్రువీకరించి జాబితాను సిబ్బంది రైతు సేవ కేంద్రాల్లో ప్రదర్శనలో ఉంచుతారని తెలిపారు. రైతులు యూరియా మరియు డిఏపి రైతు సేవ కేంద్రం తో పాటు ప్రైవేటు ఎరువుల దుకాణాల వద్ద కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఆర్ ఎస్ కె జాబితాలో తమ పేర్లు ఉంటేనే అవకాశం ఉంటుందని రైతులు అందరూ స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు. జిఎంఆర్ ఆగ్రో ఏజెన్సీస్ ఆత్మకూరు,కొత్తపల్లె మండలాల రైతులకు ఏపీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎకరానికి డిఏపి ఒక బస్తా, యూరియా, నాలుగు బస్తాలు అందజేశారు .మొదటి విడతగా ఎకరానికి యూరియా ఒక బ్యాగు , డి.ఏ. పి ఒక బ్యాగు చొప్పున 20 రోజుల గడువు తర్వాత రెండవ బస్తా ఇస్తున్నామని తర్వాత మళ్లీ 20 రోజుల గడువు తర్వాత మూడవ బస్తా ఇవ్వడం జరుగుతుందని తెలియపరిచారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మీడియా ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అ ధికారి సతీష్ బాబు గ్రామీణ ప్రాంతా రైతులు జిఎంఆర్ ఫర్టిలైజర్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం ప్రాణదాన ట్రస్టుకు దాతల విరాళం



శ్రీశైలం జూన్ 8 వార్త సాక్ష్యం

సోమవారం శ్రీశైల దేవస్థానం వి. నాగ శ్రీనివాసరెడ్డి, గుంటూరు వారు ( ప్రాణదాన ట్రస్ట్ పథకానికి విరాళం రూ. 5,00,555/-లను అందజేశారు.. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

## దేవస్థానానికి వెండి నాగాభరణం సమర్పణ



శ్రీశైలం జూన్ 8 వార్తా సాక్ష్యం



శ్రీశైల దేవస్థానంలో సోమవారం బచ్చు శివశంకర్‌రెడ్డి, కొంపల్లె, మెడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని శ్రీశైల దేవస్థానానికి సమర్పించారు. ఈ వెండి నాగాభరణం బరువు 540 గ్రాములు. ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా సావిత్రిలకు అందజేశారు. అనంత ఇరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేశారు దాతల సహకారంతో శ్రీశైలంలో వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయ అధికారులు పురోహితులు దాతలను ఆశీర్వదించారు.

# సమాచార చట్టంతో... వార్డెన్ లే టార్గెట్..?

**-పోలీస్ స్టేషన్లో నేర చరిత్ర ఉన్న వ్యక్తులే అధికారులను బ్లాక్ మెయిల్**

**-ప్రభుత్వ ఉద్యోగులను తరచుగా వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకునేనా**

**-ఆత్మకూరు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్ ల పై వేధింపులు**

**-పేద విద్యార్థుల సంక్షేమం కోరే అధికారులపై నిత్యం వేధింపులేనా**




ఆత్మకూరు జూన్ 8 వార్త సాక్ష్యం

పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల భవిష్యత్తులకు బాటలు వేసే అధికారులకు నిత్యం సమాచార హక్కు చట్టం పేరుతో అధికారులనె టార్గెట్ చేస్తూ వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు వసతి సంక్షేమ గృహాల అధికారులు వాపోతున్నారు సమాచార హక్కు చట్టం పేరుతో వార్డెన్ లను టార్గెట్ చేస్తున్న తీరుపై ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అసలు ఆ వ్యక్తి ఎవరు... సంక్షేమం కోసం పాటుపడుతున్న వార్డెన్ లనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు అనే విషయం పూర్తిగా తెలుసుకుందాం... ఆత్మకూరు సాంఘిక సహాయ కార్యాలయం పరిధిలో మొత్తం దాదాపుగా 12 వసతి గృహాలకు పైగా ఉన్నాయి కర్నూల్ నగరానికి చెందిన ఓ వ్యక్తి సోషల్ యాక్టివిటీస్ పేరుతో సమాచార చట్టాన్ని అడ్డుపెట్టుకొని అధికారుల నే టార్గెట్ చేస్తున్న తీరుపై పలు ఉద్యోగ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతున్న వార్డెన్ లనే టార్గెట్ చేస్తూ... విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న తీరుపై వార్డెన్లు అందరూ ఏకమై అత నిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ముఖ్యమైన సమాచారం గతంలో ఈ వ్యక్తిపై కర్నూలు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి వార్డెన్లకు తలనొప్పిగా మారిన ఈ వ్యక్తిపై అతి త్వరలోనే సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారుల ఆదేశాలతో సమాచార చట్టాన్ని అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేసేందుకు వార్డెన్లంతా సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రస్తుతం విద్యా సంక్షేమం కోసం పాటుపడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలనె ఆశయంతో ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ చదువు కోసం తల్లిదండ్రులను విడిచిపెట్టి వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వార్డెన్ లే విద్యార్థులు చదువులు పూర్తి అయ్యేవరకు వారి బాగోగులను అన్ని చూసుకుంటు ంటారు బాధ్యత రహితంగా విధి నిర్వహణలో ఉంటున్న వార్డెన్లను సమాచార హక్కు చట్టం పేరుతో బ్లాక్మెయిల్ చేసి దందాలకు పాల్పడుతున్న ఆ వ్యక్తిపై అతి త్వరలోనే తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ప్రాంతంలోని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం

# మహిళా విద్యార్థుల కోసం... శక్తీ యాప్ పై అవగాహన

**హెడ్ కానిస్టేబుల్ నూర్ మహమ్మద్**

ఆత్మకూరు జూన్ 8 వార్త సాక్ష్యం

శక్తి టీం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని నారాయణ విద్యా విహార్ హైస్కూల్లో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్, ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ ఆదేశాలతో ఆత్మకూరు శక్తీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహమ్మద్ సుప్రియ " శక్తీ యాప్ " పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తున్నట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ.. ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్, ఏపీకే ఫై ల్స్ లాంటివి ఏదన్నా మీ వాట్స్ అప్ లో పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ వాటి ద్వారా వారి కీ జేరిగే ఆర్థిక నష్టాల ను గురించి తెలిపి, వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు అంగన్వాడి కార్యకర్తలు అందరు వారి యొక్క ఆండ్రాయిడ్ మొబైల్స్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో ఎలా ఉపయోగించు కోవాలో తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగిం దన్నారు స్కూళ్లకు కాలేజీలకు పిల్లలకు సెలవులు ఉన్న కారణంగా పిల్లలు బావులలో చెరువులలో ఈత కొట్టడానికి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం అయినది. అదేవిధంగా మీ, మీ ఇంట్లో ని ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేసే లాగా చెప్పమని చెప్తూ ఏదైనా అనుకోకుండా యాక్సిడెంట్లు జరిగితే తలకు దెబ్బలు తగలడం వల్లనే నూటికి 90 శాతం మంది చనిపోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా తలకు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నారాయణ విద్యావిహర్ హై స్కూల్ కరస్పాండెంట్ గంజి రాజశేఖర్, గంజి కుమార్, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. సిపిఐ

**-పేదలకు సొంతింటి కల నెరవేర్చే వరకు అలుపెరగని పోరాటం**

**-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి**

**-అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసే వరకు ఆగని సిపిఐ పోరాటం**

**-సిపిఐ తాలూకా అధ్యక్షుడు ప్రతాప్**

ఆత్మకూరు జూన్ 8 వార్త సాక్ష్యం :




ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుపేదలైన ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలము పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలము కేటాయించి ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఐ పార్టీ డిమాండ్. ఫిబ్రవరి 5న వెయ్యి మంది లబ్ధిదారులతో సంతకాలు సేకరించి అర్జీలను ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక కు అందించడం జరిగిందని సిపిఐ పార్టీ నాయకులు తెలియజేశారు సోమవారం పట్టణంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మరోసారి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా అధికారం యంత్రాంగం తక్షణమే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు పట్టణంలో వర్షాకాలం వస్తే నిరుపేద కుటుంబాలైన ఏకలవ్య నగర్ గరీబ్ నగర్ ఇంద్రానగర్ లక్ష్మీ నగర్ ఇస్రాంపేట నీలి తొట్లు . ఆర్ డి టి కాలనీ. వెంగల్ రెడ్డి కాలనీ ఎస్ పి జి పాలెం ఏబీఎశీ పాలెం తదితర కాలనీలో సిపిఐ నాలుగు బృందాలుగా ఏర్పడి అర్జీలను సేకరించి పేదల పక్షాన నిరంతరం లబ్ధిదారులకు న్యాయం చేకూ రే వరకు సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నిరుపేదలు నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే సత్వరమైన చర్యలు చేపట్టి పేదలకు న్యాయం చేకూర్చాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయకపోతే సిపిఐ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు దూద్ పీరా బీసన్న.వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో బచావో.. అభినయన్ పై అవగాహన

జూన్ 8 వార్త సాక్ష్యం :

సోమవారం మండల పరిధిలోని వ్యవసాయ శాఖ మండల అధికారిని కే.హేమలత ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలోని నల్లకాల్వ , బాపునంతపురం, కరివేన,శ్రీపతిరావుపేట గ్రామాలలో కేత్ బచావో అభియాన్ పై అవగాహన కల్పించారుఈ కార్యక్రమని కి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ ఈశా పర్వీన్, డాక్టర్ ఎం. శివరామకృష్ణ ,డాక్టర్ ఎం. జయలక్ష్మి హాజరయ్యారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భూమి యొక్క సారవంతతను కాపాడుటకు చేపట్టవలసిన పద్ధతులు మరియు సమగ్ర పోషక యాజమాన్యం గురించి తెలియజేశారు రైతులు అధిక దిగుబడులు పంట పొలాలలో రావాలంటే తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతా రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
మంగళవారం 9 జూన్, 2026


# శ్రీశైలంలో విజయవంతంగా యోగాంధ్ర






**-భారతదేశ ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది**
**-యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం**
**-ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి**
**-నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**

శ్రీశైలం జూన్ 8 వార్త సాక్ష్యం:

శ్రీశైల దేవస్థానం భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సోమవారం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగా చేశారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానం కార్య నిర్వహణాధి. కారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్ర మాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపా రు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసా గుతాయని వెల్లడించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతా యని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు. ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు. యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ – విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకటశివ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవచేతన' బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ

ఆత్మకూరు జూన్ 8 వార్త సాక్ష్యం



ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ వి. కోమల, టి.రమా దేవి ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'నవచేతన' బాల్యారంభ అభివృద్ధి ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు గర్ల్స్ హై స్కూల్ లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూ రు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ం వైద్యాధికారి డా. షెహనాజ్ బేగం హాజరై చిన్నారుల అభివృద్ధిలో ఏర్పడే ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో అవసరమైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గర్భధా రణ నుంచి రెండే ళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైనవని వివరించా రు. ఈ దశలో సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. 'నవచేతన' మొబైల్ యాప్ ద్వారా 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధి స్థితిని అంచనా వేయవచ్చని తెలిపారు. పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం, సామాజిక--భావోద్వేగ అభివృద్ధి వంటి అంశాలను పరిశీలించి అభివృద్ధి ఆలస్యాలను ముందుగానే గుర్తించే విధానంపై మరియు అభివృద్ధి మైలురాళ్ల ప్రాము ఖ్యత గురించి డాక్టర్ షెహ నా జ్ బేగం అంగన్వాడీ కార్యకర్తలకు అవ గాహన కల్పించారు. అలాగే వయ స్సుకు అనుగుణంగా స్క్రీనింగ్ నిర్వ హణ, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్ల లను గుర్తించి సంబంధిత సేవల కు అనుసం ధానం చేయడం, తల్లిదండ్రులకు సరైన మార్గదర్శకత్వం అంది ంచడం వంటి అంశాలపై సూపర్వై జర్ కోమల శిక్షణ ఇచ్చారు. ప్రతి చిన్నారికి జీవిత ంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, నవచేతన కార్యక్రమం ద్వారా అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు నందించవచ్చని సూపర్వైజర్ టి. రమాదేవి తెలిపారు. కార్య క్రమం లో మండలంలోని 39 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు నాగేశ్వరి పాల్గొన్నారు

# వీఆర్వోలపై అధిక పని ఒత్తిడి తగదు

**-వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్ భాష**

పాములపాడు జూన్ 8 వార్త సాక్ష్యం

గ్రామస్థాయిలో పనిచేసే రెవెన్యూ అధికారులపై అధిక పని ఒత్తిడి తీవ్ర మైన ఇబ్బందులకు గురి చేయడం తగదని మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష అన్నారు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్వోలు అందరూ మృతి చెందిన విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ కు శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ , గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ మరణం జిల్లాలో ఉన్నటువంటి వీఆర్వోలకు, విలేజి సర్వేయర్ లకు,గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులకు ఇది ఎంతో బాధాకరమైనటువంటి విషయమన్నారు పై అధికారుల ఒత్తిడితో విఆర్వోలు పనిచేయలేక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విఆర్ఓలపై అధిక పని ఒత్తిడిని తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ సుభద్రమ్మకు వినతి పత్రం అందించారు కార్యక్రమంలో విఆర్వోలు శివన్న రాముడు మక్బూల్ భాష సామేలు విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.






# శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం జూన్ 8 వార్తసాక్ష్యం

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) సోమవారం ఉమామహేశ్వర భజన మండలి, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లా వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ప్రతి రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం నిర్వహిస్తారు ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివశివశంకకరా, హరహరమహదేవ, పార్వతీ పరమేశ్వరా, శంభోశంభో, లింగాష్టకం, ఓంకార రూపిణి, శంకర శివా, పార్వతీతనయా, శివుడే దైవము, పరమేశ్వరీ జగదీశ్వరి మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని శివరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామస్వామి, రామకృష్ణారెడ్డి, పెద్దయ్య, రాజు, చిన్నయ్య, రామలక్ష్మిరెడ్డి, కిరణ్, రామరావు తదితరులు

# ప్రజావాణి బాధితులకు జిల్లా కలెక్టర్ భరోసా



వార్త సాక్ష్యం జూన్ 8 కరీంనగర్ ప్రతినిధి :

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా కొనసాగుతోంది. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు సూచించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 144 దరఖాస్తులు అందాయి. జిల్లాలో 4, 6, 8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామసభలు జరుగుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సభల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆటోలో వచ్చిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వకు అండగా..గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వ తన కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు ప్రజావాణికి హాజరయ్యారు. ఆటోలో వచ్చిన ఆమె పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.

తన కుమారులు తనను వేధిస్తున్నారని మల్లవ్వ విన్నవించగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మహిళా సంక్షేమ శాఖ అధికారిణి సరస్వతిని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అధికారులు గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించి, కుమారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మల్లవ్వ సమస్యకు పరిష్కారం లభించింది.



వార్త
మంగళవారం 9 జూన్, 2026

# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి :

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ**

ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి, ప్రజాసేవ, పరిపాలనలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశాలు కేవలం పనుల పురోగతిని అంచనా వేసేందుకు మాత్రమే కాకుండా అధికారుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చూపుతున్న అంకితభావం, కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధిస్తోందని, దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతోందని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, పెద్ద పారిశ్రామిక సంస్థలు తక్కువ సమయంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా గుర్తించడం ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పుట్టపర్తిలో ప్రారంభించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రజా సేవల అందజేత, వివిధ శాఖల పనితీరుపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విద్యుత్ రంగంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి నేడు వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాలకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించే స్థాయికి చేరుకున్నామని అన్నారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంలో అధికారులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజాసేవను బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని, రైతులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు వంటి సాధారణ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి అధికారి తన పనితీరును నిరంతరం మెరుగుపరుచుకుంటూ ప్రతి నెలా కొంతైనా పురోగతి సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఏర్పడుతున్న సానుకూల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి ప్రతి నెలా సమీక్షిస్తున్నారని, అధికారుల పనితీరు నిరంతరం మెరుగుపడాలి తప్ప తగ్గకూడదని స్పష్టం చేశారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందించిందని, గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయడంతో కొత్త పనుల అమలుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తున్న నేపథ్యంలో అధికారులు కూడా వేగవంతంగా స్పందించి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. పనితీరులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తగిన చర్యలు తప్పవని, భవిష్యత్ పోస్టింగ్‌లు, బదిలీలు కూడా పనితీరు ఆధారంగానే నిర్ణయించబడతాయని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ రేషన్ డీలర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించకపోవడం, సరుకుల పంపిణీలో తేడాలు ఉండటం వంటి అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం తరహాలో రేషన్ పంపిణీ వ్యవస్థలో కూడా అధిక ప్రజా సంతృప్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదాముల నుంచి తక్కువ బరువుతో సరుకులు అందుతున్నాయనే డీలర్ల ఫిర్యాదులపై స్పందిస్తూ, వేయింగ్ స్కేల్స్ ద్వారా బరువు ధృవీకరించి, ప్రింటెడ్ రశీదులతోనే సరుకులను లోడ్ చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది పనితీరును మెరుగుపరిచే బాధ్యతను జాయింట్ కలెక్టర్ తీసుకోవాలని సూచించారు. అన్నా క్యాంటీన్ల పనితీరు రాష్ట్ర స్థాయిలో మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలపై సమీక్షిస్తూ ప్రజల సంతృప్తి శాతం క్రమంగా తగ్గుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, బస్ డిపోలలో మరుగుదొడ్లు, తాగునీరు, సీటింగ్ సౌకర్యాల కొరతతో పాటు సర్వీసులు సమయానికి అందకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. జిల్లాలోని బస్ డిపోలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు కేవలం విధులు నిర్వహించడం కాకుండా సంస్థకు విలువను జోడించేలా పనిచేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ఎఫ్-లైన్ సర్వే పనితీరు గత ఏడాదితో పోలిస్తే మెరుగుపడిందని పేర్కొంటూ, రవాణా శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా విశ్లేషించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు వివరించగా, వాటికి ఆమోదం లభిస్తే డ్రైవింగ్ టెస్టుల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై మాట్లాడుతూ తాగునీరు, గృహనిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను సానుకూల, ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌లుగా వర్గీకరించి పనితీరును అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని, అదే విధంగా అధికారులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, చిన్న అభివృద్ధి పనుల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాల్లో ఎన్ని వీధి దీపాలు పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదనే అంశాలపై సమగ్ర చెక్‌లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆర్డీఎస్ఎస్,పథకం కింద చేపట్టిన ప్రతి ఫీడర్ పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు లేదా చెట్లు కూలి సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి కొత్త పథకాలు మంజూరు కావాలంటే ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను శాతం వంద పూర్తి చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు.

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ,**

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో జిల్లాలో దాదాపు 9,340 పెండింగ్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొంటూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీశైలం, నంద్యాల జిల్లాల్లో విద్యుత్ లైన్ల అప్‌గ్రేడేషన్, సబ్‌స్టేషన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు అటవీ శాఖ అవసరమైన అనుమతులను ప్రాధాన్యతతో మంజూరు చేసి సానుకూల సహకారం అందించాలని కోరారు. అలాగే పాత విద్యుత్ లైన్ల ఆధునీకరణకు అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన జారీ అయ్యేలా చూడాలని సూచించారు.

శ్రీశైలం - దోర్నాల రహదారిపై ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రోడ్డు పక్కన ఉన్న బర్మ్‌ను సురక్షితంగా నిర్వహించాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. ఈ విషయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో సంజామల మండలంలోని ఎగ్గొని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ సంబంధిత పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ అంశంపై ఎంఆర్‌ఓతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న పనులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో గోస్పాడు ప్రాంతంలో 9 సెం.మీ., నంద్యాలలో 4 సెం.మీ. వర్షపాతం నమోదైందని, డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, బనగానపల్లి ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 6,87,663 మంది పురుషులు, 7,17,497 మంది మహిళలు, 283 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఓటర్ల సమస్యల పరిష్కారం కోసం 1950 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 7 ఆర్టీసీ డిపోల ద్వారా రోజూ సుమారు 22 వేల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. అలాగే జిల్లాలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, ఇప్పటివరకు 11,500 టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**పాణ్యం ఎమ్మెల్యే చరితారెడ్డి మాట్లాడుతూ**

గడివేముల, పాణ్యం మండలాలకు సకాలంలో సాగునీరు అందడంతో మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు.

గడివేముల ప్రాంతంలో మరింత ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

లో-వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ**

ఆళ్లగడ్డ బస్టాండ్‌కు రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆర్టీసీ డిపోలకు ఆదాయ వనరులు పెంచి అభివృద్ధికి వినియోగించే అవకాశాలు కల్పించాలని కోరారు. ఎరువుల వినియోగ నియంత్రణ, రైతులకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ**

జల జీవన్ మిషన్ పనులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు.

ఆర్డీఎస్ కింద మిగిలిన గ్రామాలను ఫేజ్-2లో చేర్చాలని సూచించారు.

కొలనుభారతి దేవస్థానానికి త్రీఫేజ్ విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ**

ఆత్మకూరు--దోర్నాల రహదారిని విస్తరించి రాకపోకలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలని కోరారు.



# శీనన్న వచ్చాకే దశాబ్దాల అభివృద్ధి సాధ్యమైంది

-పొన్నేకల్‌కు దక్కిన ప్రాధాన్యతను గుర్తించే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాం..
-ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణయాలే మమ్మల్ని కదిలించాయి..
-వివిధ పార్టీల నుంచి తరలివచ్చి.. స్వచ్ఛందంగా చేరిన వారి స్పష్టీకరణ..
-తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో హస్తం కండువా కప్పుకున్న 50 కుటుంబాలు..

వార్త సాక్ష్యం జూన్ 8 ఖమ్మం

ఖమ్మం : దశాబ్దాలుగా మా ప్రాంతంలో జరగని అభివృద్ధి.. మంత్రి పొంగులేటి శీనన్న వచ్చిన తర్వాతే కళ్లముందు సాక్షాత్కరిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వడం, మా పొన్నేకల్ గ్రామంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మిస్తుండటమే ఇందుకు నిదర్శనం. మా గ్రామానికి, మా ప్రాంతానికి మంత్రి పొంగులేటి ఇస్తున్న ఈ ప్రత్యేక ప్రాధాన్యతను గుర్తించే మేమంతా కాంగ్రెస్ బాట పట్టామని పార్టీలో చేరిన పలువురు నేతలు పేర్కొన్నారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా ఖమ్మం రూరల్ మండలంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది.



బీఆర్ఎస్, సీపీఎం సహా వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమానికి, పొంగులేటి అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పార్టీలో చేరారు. క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నేకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ చేరికల ప్రక్రియ విజయవంతంగా సాగింది.

-తరలివచ్చిన కుటుంబాలు..

కాంగ్రెస్ గూటికి చేరిన వారిలో రాయల సైదులు, మారపొంగు నరేష్, సిరిపల్లి లక్ష్మయ్య, గార్లపాటి ఉపేందర్, వరగాని ఉపేందర్ కుటుంబాలతో పాటు సుమారు 50 కుటుంబాల వారు ఉన్నారు. దశాబ్దాల వెనుకబాటుకు పొంగులేటి చొరవతోనే మోక్షం లభిస్తుందని నమ్మి, తమ గ్రామాభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యం చిన్ని కృష్ణారావు, ఖమ్మం రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, పొన్నేకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రవి, లింగా శ్రీనివాస్, గునిగంటి రమేష్, తేళ్లపూడి శ్రీనివాస్, వరగాని శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు, పొన్నేకంటి ఉపేందర్, పెద్దపొంగు ఉపేందర్, మోరు రమేష్, మురకొండ వెంకటేశ్వర్లు, వరగాని నాగేశ్వరరావు, బొడ్డు హనుమంతు, కొత్తా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి నిల్వలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





-ధాన్యం నిల్వల భద్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి
-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
-ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియపై ఆకస్మిక తనిఖీ

వార్త సాక్ష్యం జూన్ 8 నాగర్‌కర్నూల్:

మండలంలోని చందుబట్ల గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో నిల్వ ఉంచిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సోమవారం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం నిల్వలు, వాటి భద్రత, నిర్వహణ విధానాలను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైస్ మిల్లులో నిల్వ చేసిన వరి ధాన్యం వివరాలను సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ధాన్యం నిల్వ చేసే గోదాముల సామర్థ్యం, తేమ శాతం, నాణ్యత పరిరక్షణ చర్యలు, రవాణా ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలపై అధికారులు ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యానికి ఎలాంటి నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నిల్వల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, రైతుల శ్రమకు తగిన విలువ దక్కేలా ధాన్యం నాణ్యతను కాపాడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల నుంచి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేసి, రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా డేటా నమోదు ప్రక్రియను సకాలంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలు అందిస్తూ, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అలాగే నిల్వల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం నిల్వ కేంద్రాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ, ధాన్యం నిల్వ కేంద్రాలు, గోదాముల వద్ద భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిల్వల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, రైతుల కష్టార్జిత పంట భద్రంగా నిల్వ ఉండేలా అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, డి ఎం సివిల్ సప్లై రాజేందర్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లు ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి





-జిల్లా కలెక్టర్ రాజర్షిషా

వార్త సాక్ష్యం జూన్ 08 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన,సమగ్ర రూపాంతరం కేవలం ప్రజా భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నార్నూర్ మండలం కొత్తపల్లి (హెచ్)గ్రామంలోని నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సభలో గ్రామస్తుల నుంచి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తక్షణమే నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీరు, అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని వ్యవసాయం వర్షపాతంపైనే ఆధారపడి ఉన్నందున, రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంచుకోవాలని సూచించారు.ఆగస్టు 15 నాటికి ఆశించిన వర్షాలు పడకపోతే పెసర్లు, కందులు, మినుములు, సోయాబీన్ వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలన్నారు. ముందస్తు విత్తనాలు వేసి నష్టపోవద్దని,పదును పడ్డాకే విత్తాలని వ్యవసాయ అధికారుల సలహాలను గుర్తు చేశారు. అలాగే తక్కువ ధరకే అమ్మే నకిలీ విత్తనాలను నమ్మి మోసపోవద్దని,కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే కొనుగోలు చేసి రసీదులు భద్రపరుచుకోవాలని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై సమాచారం ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ టాయిలెట్లను, పుల్లబాయి-దేవిదాస్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహ గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో పుల్లారావు, సర్పంచ్ చవాన్ దిగంబర్,స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్



వార్త సాక్ష్యం జూన్ 8 జగిత్యాల:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



వార్త సాక్ష్యం జూన్ 08 నిర్మల్ ప్రతినిధి :

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య,వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు,భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్,డిఆర్ఓ రాథోడ్ రమేష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

వార్త సాక్ష్యం జూన్ 8 జగిత్యాల:



ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు.

# క్రీడలు

# బిజినెస్

## ఆఫ్ఘనిస్తాన్‌ను దెబ్బతీసిన ఇండియన్ స్పిన్నర్లు

**- ఇన్నింగ్స్ 300 రన్స్ తేడాతో భారీ విజయం**




ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇండియా ఇన్నింగ్స్ 300 రన్స్ తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 112 రన్స్‌కే ఆఫ్ఘనిస్తాన్ ఆలౌటైంది. భారత స్పిన్నర్ సుతార్ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు తీసుకోగా, రెండో ఇన్నింగ్స్‌లో సుందర్ 4, కుల్దీప్ 3 వికెట్లు తీసుకున్నారు. భారత్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆఫ్ఘనిస్తాన్ చిత్తుగా ఓడింది. న్యూ చండీఘడ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 300 రన్స్ తేడాతో భారత్ భారీ విక్టరీ సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 112 పరుగులకే ఆలౌటైంది. ఇవాళ మూడవ రోజు 14 వికెట్లు పడ్డాయి. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 564 రన్స్ చేయగా, ఆఫ్ఘనిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 152 రన్స్‌కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత స్పిన్నర్ మానవ్ సుతార్ ఆరు వికెట్లు తీసి ఆఫ్ఘన్ బ్యాటర్లను దెబ్బతీశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఫాలోఆన్ ఆడిన ఆఫ్ఘనీలు మరీ దారుణంగా చేతులెత్తేశారు. టాపార్డర్ బ్యాటర్ల దాదాపు విఫలం అయ్యారు. ఓపెనర్ అటల్ 42, గుర్బాజ్ 24 రన్స్ చేశారు. 412 పరుగులు వెనకబడి ఫాలోఆన్ ఆడిన ఆఫ్ఘనిస్తాన్ ఎక్కడ కూడా నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై భారత స్పిన్నర్లు సత్తా చాటారు. ఆఫ్ఘనిస్తాన్ కేవలం 35.3 ఓవర్లలో తన రెండో ఇన్నింగ్స్‌లో 112 రన్స్ చేసి ఆలౌటైంది. మూడో రోజు వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో సుందర్ 4, కుల్దీప్ మూడు వికెట్లు తీసుకున్నారు.

## మెదక్‌కు తిలక్ -వరంగల్‌కు సిరాజ్




టీజీ20 లీగ్ వేలంలో రూ. 33 లక్షలతో తిలక్ టాప్. మిలింద్‌కు 17 లక్షలు. సిరాజ్‌కు 14 లక్షలు టీమిండియా స్టార్ క్రికెటర్లు తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్ తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్ (టీజీ 20)లో తమ బ్యాట్, బాల్ పవర్ చూపేందుకు సిద్ధం అవుతున్నారు. రాష్ట్రంలోని క్రికెటర్లకు ఐపీఎల్ తరహా వేదిక అందించేందుకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఈ నెల 21 నుంచి నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక లీగ్ తొలి ఎడిషన్ కోసం ఆదివారం నిర్వహించిన ఆటగాళ్ల వేలంలో తిలక్ అత్యధిక రేటు పలికాడు. ఐకాన్ కేటగిరీలోని టాప్ ప్లేయర్ల కోసం 8 ఫ్రాంచైజీలు పోటీ పడగా.. రూ. 33 లక్షల రికార్డు ధరకు తిలక్‌ను మెదక్ ఫాల్కన్స్ సొంతం చేసుకుంది. స్టార్ పేసర్ సిరాజ్‌ను రూ.14 లక్షలకు వరంగల్ వారియర్స్ కైవసంచేసుకుంది.తెలంగాణ ప్రభుత్వ అప్పులు అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విభాగంలో లెఫ్మార్మ్ పేసర్ సీవీ మిలింద్‌కు భారీ డిమాండ్ ఏర్పడగా టీమిండియా స్టార్ క్రికెటర్లు తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్ తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్ (టీజీ 20)లో తమ బ్యాట్, బాల్ పవర్ చూపేందుకు సిద్ధం అవుతున్నారు. అతడిని రూ 17 లక్షల అత్యధిక ధరకు ఖమ్మం ఏసెస్ జట్టు కొనుగోలు చేసింది. ఇతర ఐకాన్ ప్లేయర్లలోరవి కిరణ్ (పాలమూరు), టి. రవితేజ (మెదక్ ), తనయ్ త్యాగరాజన్ (రంగారెడ్డి రైజర్స్), రాహుల్ బుద్ధి (నల్గొండ నైట్స్), తన్మయ్ అగర్వాల్ (కరీంనగర్ డైమండ్స్), రోహిత్ రాయుడు (పాలమూరు) కూడా మంచి రేటు దక్కించుకున్నారు. ఏ -కేటగిరిలో అర్ఫాజ్ అహ్మద్, అభిరత్ రెడ్డి చెరో రూ.11 లక్షల ధర పలికారు. వేలం కోసం ప్రతీ ఫ్రాంచైజీకి కేటాయించిన రూ. 60 లక్షల పర్స్ కేటాయించారు. అన్ని ఫ్రాంచైజీలు మొత్తం రూ.4.74 కోట్లు ఖర్చు చేసి 160 మంది ఆటగాళ్లను కొనుగోలు చేశాయి.


## తిలక్ వర్మకు రూ.33 లక్షలు



క్రికెటర్లపై కాసుల వర్షం కురిపించిన టీజీ20 ఆటగాళ్ల వేలం హైదరాబాద్ క్రికెట్‌లో సరికొత్త అంకం. టీజీ20 ఆటగాళ్ల వేలంలో ఫ్రాంఛైజీలు క్రికెటర్లపై కాసుల వర్షం కురిపించాయి. దిగ్గజ క్రికెటర్లలో తిలక్ వర్మ రూ.33 లక్షలు (మెదక్ ఫాల్కన్స్) దక్కించుకోగా.. పేసర్ మహ్మద్ సిరాజ్ రూ.14 లక్షలు (వరంగల్ వారియర్స్), సివీ మిలింద్ రూ.17 లక్షలు ( ఖమ్మం ఏసెస్) వేలంలో అత్యధిక ధర సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని రామోజి ఫిల్మ్‌సిటీలో ఆదివారం జరిగిన ఆటగాళ్ల వేలంలో 1300 మంది క్రికెటర్లు అదృష్టం పరీక్షించుకోగా.. 8 ఫ్రాంఛైజీలు 160 మంది క్రికెటర్లను కొనుగోలు చేశాయి. హెచ్‌సీఏ తరఫున రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించిన క్రికెటర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచిన ఫ్రాంఛైజీలు.. ఆ తర్వాత లీగ్ దశలో, జిల్లాల తరఫున ప్రాతినిధ్యం వహించిన క్రికెటర్లను తీసుకునేందుకు ఆసక్తి చూపించాయి. అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో అత్యధిక ధర దక్కించుకున్న క్రికెటర్‌గా సీవీ మిలింద్ నిలిచాడు. దినవతెలంగాణ-హైదరాబాద్‌గ్గజ ప్లేయర్ల జాబితా నుంచి మాజేటి రవి కిరణ్ రూ.13 లక్షలు (పాలమూరు స్ట్రయికర్స్), టి రవిజేత రూ.12 లక్షలు (మెదక్ ఫాల్కన్స్), తనయ్ త్యాగరాజన్ రూ. 11 లక్షలు (రంగారెడ్డి రైజర్స్), రాహుల్ బుద్ధి రూ. 8 లక్షలు (నల్గొండ నైట్స్), తన్మయ్ అగర్వాల్ రూ.8 లక్షలు (కరీంనగర్ డైమండ్స్), కొలగాని రోహిత్ రాయుడు రూ.6.5 లక్షలు (పాలమూరు స్ట్రయికర్స్) వేలంలో మంచి ధర దక్కించుకున్నారు. ఏ ప్లస్ విభాగంలో ఆమన్ రావు రూ.12 లక్షలు (వరంగల్ వారియర్స్), ఎం. సాయి ప్రజ్ఞయ్ రెడ్డి రూ.11 లక్షలు (పాలమూరు స్ట్రయికర్స్), గంగపురం అజయ్ దేవ్ గౌడ్ రూ.11 లక్షలు (హైదరాబాద్ ఈ చాంపియన్స్), నోముల నితిన్ సాయి యాదవ్ రూ.9 లక్షలు (రంగారెడ్డి రైజర్స్), ఆరోన్ జార్జ్ రూ.7.5 లక్షలు (రంగారెడ్డి రైజర్స్), రక్షణ్ రెడ్డి రూ.6 లక్షలు (నల్గొండ నైట్స్)లు వేలంలో ఫ్రాంఛైజీలను ఆకర్షించారు. ఏ కేటగిరీ నుంచి అభిరాత్ రెడ్డి రూ. 11 లక్షల ధరకు హైదరాబాద్ ఈ చాంపియన్స్ సొంతమవగా.. అర్ఫాజ్ అహ్మద్ సైతం రూ. 11 లక్షలకు నల్గొండ నైట్స్ గూటికి చేరాడు.


## పశ్చిమాసియా యుద్ధం

**- పెరిగిన నిత్యావసర ధరలతో భారతీయుల ఇక్కట్లు**



ఇరాన్‌అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇప్పటికే అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయి. ఇండియాలో వరుసగా ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. అసలు ఎల్పీజీ సిలిండర్లు దొరకడమే కష్టమైపోయింది. ఇదంతా ఇప్పుడు సామాన్యుడిపై పడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. దీనికి పశ్చిమాసియా యుద్ధంతోపాటు అనేక కారణాలున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఇటీవల ఆర్బీఐ వేసిన అంచనాలు, ఈ ఏడాది సాధారణ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, రూపాయి బలహీనపడటం వంటివి అన్నీ కలిపి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. చమురు ధరలు పెరగడం కారణంగా ముడి సరుకు ధరలు పెరిగి, ఫలితంగా ఆహార తయారీ సంస్థలకు ఉత్పత్తి వ్యయం పెరుగుతోంది. అలాగే, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి. దీనివల్ల కలిగే నష్టాన్ని కంపెనీలు వినియోగదారులపైకి మళ్లిస్తున్నా. ఆహారోత్పత్తులు, నిత్యావసరాల ధరలు పెంచుతున్నాయి. లేదా వస్తువుల పరిమాణం తగ్గిస్తున్నాయి. అన్నిరంగాలపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా ముడిసరుకుల ధరలు, రవాణా చార్జీలు పెరగడం సమస్యగా మారింది. ప్యాకేజింగ్ ఖర్చులు కూడా పెరిగాయి. ఇందుకు అవసరమైన ముడిసరుకులైన ప్లాస్టిక్ ర్యాపర్లు, అట్టలు వంటివి, ఇతర ఉత్పత్తులు కూడా విదేశాల నుంచి రావాలి. ఇరాన్‌అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇప్పటికే అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయి. ఇండియాలో వరుసగా ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. అసలు ఎల్పీజీ సిలిండర్లు దొరకడమే కష్టమైపోయింది. వీటి ధరలు కూడా పెరుగుతుండటం కంపెనీలకు భారంగా మారింది. విదేశాల నుంచి రావాల్సిన అనేక సరుకుల రవాణా నిలిచిపోవడం పెద్ద సవాలుగా మారింది. వీటన్నింటినీ ముందుగా ఎదుర్కొనేందుకు సిద్ధమైనవి ఎఫ్ఎంసీజీ కంపెనీలే. హిందుస్తాన్ యునీలీవర్, గోద్రేజ్, డాబర్ ఇండియా వంటి కంపెనీలు ఇప్పటికే స్వల్పంగా తమ ఉత్పత్తుల ధరలు పెంచాయి. అలాగే బ్రిటానియా వంటి సంస్థలు తమ ఉత్పత్తుల బరువు, పరిమాణం తగ్గిస్తున్నాయి. రూ.10 నుంచి రూ.20 వరకు ఉండే వస్తువుల ధరలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వీటి ధరలు పెంచడం ఆయా కంపెనీలకు అంత లాభదాయకం కాదు. అందుకే ఉత్పత్తుల బరువు తగ్గించాలని చూస్తున్నాయి. దీన్ని ష్రింక్‌ఫ్లేషన్ అంటారని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ప్రస్తుత సంక్షోభం కారణంగా దేశంలో ఆటోమొబైల్ ఉత్పత్తులైన బైకులు, కార్లపై కూడా పడుతోంది. వాహనాల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. విమానాల ఫ్యుయెల్ ధరలు పెరగడంతో చాలా సంస్థలు విమాన సర్వీసుల్ని నిలిపివేశాయి. ఇదే సమయంలో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. సిబ్బందికి అనవసర ప్రయాణాల్ని నిలిపివేసింది.అలాగే, మార్కెటింగ్, అడ్వర్‌టైజింగ్ ఖర్చుల్ని కూడా కంపెనీలు తగ్గించుకుంటున్నాయి. కంపెనీలు పెరిగిన ఈ ఖర్చుల్ని తమ వినియోగదారులపైకి మళ్లిస్తున్నాయి. దీంతో సామాన్యుడు ఇబ్బందిపడుతున్నాడు.

## ఒడిదుడుకుల్లోనే పయనం!




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం కూడా ఒడిదుడుకుల్లోనే పయనించవచ్చు. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టకపోవడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది. దీనికితోడు వర్షాభావ పరిస్థితులు, ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ 1.1 శాతం తగ్గి 6.6 శాతానికే పరిమితం కావచ్చన్న రిజర్వ్ బ్యాంక్ అంచనాలు కొనుగోళ్లను ఆటంకపర్చే వీలున్నది. అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 532.40 పాయింట్లు లేదా 0.71 శాతం కోల్పోయి 74,243.34 దగ్గర ఆగింది. నిఫ్టీ 181.05 పాయింట్లు లేదా 0.76 శాతం పడిపోయి 23,366.70 వద్ద నిలిచింది. ఈ క్రమంలో ఈ వారంలోనూ మదుపర్లు అమ్మకాలకు పెద్దపీట వేయవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం కూడా ఒడిదుడుకుల్లోనే పయనించవచ్చు. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టకపోవడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది. దీనికితోడు వర్షాభావ పరిస్థితులు, ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను దేశ జీడీపీ 1.1 శాతం తగ్గి 6.6 శాతానికే పరిమితం కావచ్చన్న రిజర్వ్ బ్యాంక్ అంచనాలు కొనుగోళ్లను ఆటంకపర్చే వీలున్నది. అయితే గత శుక్రవారం ఆర్బీఐ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచడం, విదేశీ పెట్టుబడులకు ఊతమిచ్చే నిర్ణయాలు రావడం, గత ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ 7.7 శాతానికి పెరుగడం వంటివి పెట్టుబడులకు దోహదం చేయవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో రూపీ పెరిగితే.. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కాగా, పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితులు దిగజారిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. ఇది చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడికి దారితీయగలదు. అయితే అమెరికా-ఇరాన్ మధ్య శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లకు ఉత్సాహమే. తగ్గే ముడి చమురు ధరలు కలిసొస్తాయి. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, కరెన్సీ మార్కెట్‌లో రూపీ పెరిగితే.. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకర్షణీయంగా కనిపించవచ్చు. కాగా, పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితులు దిగజారిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. ఇది చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడికి దారితీయగలదు. అయితే అమెరికా-ఇరాన్ మధ్య శాంతి స్థాపనకు అడుగులు పడితే విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,000 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,600-23,800 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చనీ చెప్తున్నారు. గమనిక.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.


# పుట్టిన అందరికీ కనీస అవసరాలుంటాయి

## ఆలోచింపజేసేలా వంద దేవుళ్లు ట్రైలర్



విజయ్ ఆంటోని బిచ్చగాడు డైరెక్టర్ శశి డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం 'వంద దేవుళ్లు'. తాజాగా మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ లోకంలో ప్రాణాలతో పుట్టిన అందరికీ కనీస అవసరాలుంటాయి. తినడం, నిద్రపోవడం, తోడు వెతుక్కోవడం అనే డైలాగ్‌తో షురూ అయింది ట్రైలర్. తెలుగు, తమిళంలో సూపనర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు విజయ్ ఆంటోని. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ బిచ్చగాడు డైరెక్టర్ శశి డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం 'వంద దేవుళ్లు'. తాజాగా మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ లోకంలో ప్రాణాలతో పుట్టిన అందరికీ కనీస అవసరాలుంటాయి. తినడం, నిద్రపోవడం, తోడు వెతుక్కోవడం అనే డైలాగ్‌తో షురూ అయింది ట్రైలర్. తర్వాత హీరోహీరోయిన్ల ప్రేమ సన్నివేశాలు, భార్యా భర్తల అనుబంధం, తల్లీ కొడుకుల అనుబంధం.. ఇలా ఫ్యామిలీ ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యే అన్ని ఎలిమెంట్స్‌తో సినిమాను తీసినట్టు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. విజయ్ ఆంటోనీ సినిమాలంటే బలమైన సామాజిక సందేశం ఉంటుందని తెలిసిందే. ఈ సారి కూడా బాక్సాఫీస్ వద్ద తన సినిమాతో అందరినీ ఇంప్రెస్ చేయడం పక్కా అని ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. రైతు సమస్యల చుట్టూ తిరిగే కథాంశంతో రాబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. ఈ మూవీలో స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని జూన్ 19న విడుదల చేస్తున్నారు.


## 'జంగా' మాస్ లుక్‌లో త్రిగుణ్




టాలెంటెడ్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం జంగా. త్రిగుణ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ జంగా మోషన్ పోస్టర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌లా కనిపించిన త్రిగుణ్ ఇందులో రా అండ్ రస్టిక్ లుక్‌లో ఊరమాస్‌గా కనిపించబోతున్నట్టు మోషన్ పోస్టర్ చెబుతోంది. తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ త్రిగుణ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం జంగా. ఈ చిత్రానికి కెవిన్ (గడ్డం శ్రీహరి) కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వ వహిస్తున్నాడు. త్రిగుణ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ జంగా మోషన్ పోస్టర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌లా కనిపించిన త్రిగుణ్ ఇందులో రా అండ్ రస్టిక్ లుక్‌లో ఊరమాస్‌గా కనిపించబోతున్నట్టు మోషన్ పోస్టర్ చెబుతోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రానికి కృష్ణ సౌరభ్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు రాయగా.. కాసర్ల శ్యాం, పూర్ణాచారి, కళ్యాణ్ చక్రవర్తి పాటలు రాస్తున్నారు. ఈ మూవీని వనిత కిలారి సమర్పణలో ఆర్కే ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రమ్య కిలారి, జయ చంద్ర నాయుడు కిలారి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నేహా పఠాన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. వరలక్ష్మి శరత్‌కుమార్, శ్రావణ్, మధునందన్, గగన్ విహారి, సమీర్, రఘుకారుమంచి, రచ్చ రవి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## నాగచైతన్య వృషకర్మ క్రేజీ న్యూస్

– భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!



కార్తీక్ దండు దర్శకత్వంలో అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్



యశ్ టాక్సిక్ బిటీఎస్ వీడియో అదిరిందంతే కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్. గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బిటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బిటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. కన్నడ, తెలుగు పాన్ ఇండియా సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. టాక్సిక్‌లో ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆగస్టు 7న "కొరియన్ కనకరాజు"

– వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంగీత సంచలనం ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకోవడంతో సినిమా ఆల్బమ్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి.' అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్‌నే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో వరుణ్ తేజ్ కొరియన్ భాషలో "నేను తిరిగొచ్చేశా" అంటూ చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో కథలో కొరియన్ భాషకు, కొరియా నేపథ్యానికి ఉన్న సంబంధం ఏమిటనే ప్రశ్న అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.